క్లుప్తంగా

ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు



తనిఖీ చేస్తున్న అధికారులు

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో సోమవారం వ్యవసాయ శాఖ, పోలీసులు సంయుక్తంగా ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అంతర్గాం మండల వ్యవసాయాధికారి కల్వల సతీశ్, ఏఈఓలు రమేశ్, హరీశ్, రామగుండం సీఐ తంగళ్లపల్లి ప్రవీణ్‌కుమార్, ఎస్సై వెంకటస్వామి ఉన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

మంథని: మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం అందించడం చరిత్ర అంటూ మంథనిలో బీజేపీ నాయకులు సోమవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కరోనా విపత్తు, వర్షాకాలం, యుద్ధ వాతావరణం తట్టుకోవడానికి ముందస్తుగా దేశ ప్రజానీకం ఆరోగ్య, ఆహార భద్రత పరంగా ప్రతీ మనిషికి ఆయుష్మాన్ భారత్, మూడు నెలల రేషన్ అందిస్తున్నారని పార్టీ పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ తెలిపారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్, నాయకులు బోయిని నారాయణ, సామల అశోక్, దాసరి శ్రవణ్, రామోజు లక్ష్మణ్, పార్వతి విష్ణు, రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

ఎలిగేడు: భారత ప్రధాని నరేంద్ర మోదీ పీఎంగ 11ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు మండల కేంద్రంలో మొక్కలు నాటారు. నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, మల్లారపు అంజయ్య, అమరగొండ గంగయ్య, ఇల్లందుల పర్శరాములు, అడ్డుగుంట తిరుపతిగౌడ్, రాయపాక మనోహర్, గడ్డం సతీశ్‌రెడ్డి, తిరుపతియాదవ్, ఆసంపల్లి రవి, అమరగొండ విజయభాస్కర్, వంగ సాగర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రాజకీయ స్వార్థం కోసమే అసత్య ఆరోపణలు

మంథని: రెడ్డి చెరువులో మట్టి తీసి డబ్బులు అక్రమంగా వసూలు చేస్తున్నారని, అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఆధారాలు ఉంటే రుజువు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్, సాదుల శ్రీకాంత్, కుడుదుల వెంకన్న, ఆర్ల నాగరాజు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ సంఘటన బాధాకరమని, బాధిత కుటుంబాలకు అండగా ఉండాల్సిన నాయకులు రాజకీయంగా వాడుకోవడం సరికాదన్నారు. దొరగార్ల శ్రీనివాస్, దాది క్రాంతి, సురేశ్ ఉన్నారు.

ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

గోదావరిఖనిటౌన్: ప్రైవేయిట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి పొందిన పాఠశాలల్లోనే తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి ఆజాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బరిగెల ప్రసన్న, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలుగూరి చింటూ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేశ్, గాజుల వినయ్, బన్నీ, రాకేశ్ పాల్గొన్నారు.

శ్రీపాదకాలనీని అల్లూరులోనే కొనసాగించాలి

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పూర్వపు 18వ డివిజన్‌లోని శ్రీపాదకాలనీని నూతనంగా ప్రవేశపెడుతున్న 23వ డివిజన్‌లోని అల్లూరులో కొనసాగించాలని శ్రీపాదకాలనీవాసులు కోరారు. రామగుండం మున్సిపల్ కమిషనర్ జె.అరుణశ్రీకి సోమవారం వినతిపత్రం సమర్పించారు. భౌగోళికంగా సంబంధం లేని వేరే డివిజన్ అయిన హనుమాన్‌నగర్‌లో కలపాలన్నారు. ఈ డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను వెంటనే విరమించుకోవాలని, లేనియెడల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని కాలనీవాసులు పేర్కొన్నారు. బాదె భూమయ్య, దాసరి బాలరాజు, కంక శ్రీనివాస్, పి.రాజమల్లు, బాదె శంకర్, సాంబరాజు, కనకయ్య, రాజు, శోభన్‌బాబు, ధోని, రమాకాంత్, శ్రీనివాస్, సాగర్ పాల్గొన్నారు.

సర్కార్ బడి.. భవితకు పునాది

- గ్రామాల్లో విస్తృతంగా ఉపాధ్యాయుల బడిబాట
- పాఠశాలల్లో విద్యాబోధన, సౌకర్యాలపై అవగాహన
- బడిలో చేర్పించేందుకు తల్లిదండ్రుల ఆసక్తి



కమాన్‌పూర్‌లో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

కమాన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయ బృందం ప్రయివేటు పాఠశాలలకు దీటుగా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. విద్యార్థులకు ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలో కల్పిస్తున్న విద్య, వసతులు, సౌకర్యాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఫొటోలతో పోస్టర్లు, ఫ్లెక్సీలు, కరపత్రాలు తయారు చేయించి ప్రచారం చేస్తున్నారు.

మండలంలో 17 ప్రభుత్వ పాఠశాలలు

మండల పరిధిలో 17 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఇందులో కమాన్‌పూర్, రొంపికుంట, జూలపల్లిలో జెడ్పీహెచ్ఎస్ ఉండగా, 4ప్రాథమికోన్నత, 10 ప్రాథమిక పాఠశాలలున్నాయి. 86 మంది ఉపాధ్యాయులు ఉండగా గతేడాది 1260 విద్యార్థులు విద్యనభ్యసించారు.

ప్రత్యేక తరగతులు..

ఈ ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులు, కంప్యూటర్, సైన్స్, మ్యాథ్స్ ల్యాబ్‌లు, ప్రత్యేక లైబ్రరీ, స్పోర్ట్స్ మెటీరియల్, కరాటే, యోగా, స్పోకెన్ ఇంగ్లిష్‌పై ప్రత్యేక క్లాస్ నిర్వహించనున్నట్లు ఉపాధాయులు చెప్తున్నారు.

పరిశోధనలకు అవకాశం..

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరిశోధనల్లో పాల్గొనే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ఇన్‌స్పైర్ అవార్డుల పథకంతో పాఠశాలల స్థాయి నుంచే విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తోంది.

యూనిఫాం, బుక్స్, మధ్యాహ్న భోజనం..

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటు బుక్స్, షూస్ అందిస్తున్నారు. ప్రతీరోజు మెనూ ప్రకారం సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నారు.

ఇంటింటికీ వెళ్లి అవగాహన



బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న విద్యాబోధన, సౌకర్యాలపై విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తాం. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతున్నాం.

– నాగరాజు, ఉపాధ్యాయుడు, జూలపల్లి

బడిబాటకు స్పందన



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమానికి విశేష స్పందన వస్తోంది. ఉపాధ్యాయులను బృందాలుగా ఏర్పాటు చేసి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

– ఇల్లందుల విజయ్‌కుమార్, ఎంఈవో, కమాన్‌పూర్

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం



మాట్లాడుతున్న అంతటి అన్నయ్యగౌడ్

సుల్తానాబాద్: బీఆర్ఎస్ పాలనలో సుల్తానాబద్ అభివృద్ధి శూన్యం అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ అన్నారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో సుల్తానాబాద్ మున్సిపల్, మండలంలో రూ.50కోట్ల మేర అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం సుల్తానాబాద్‌లో రూ.18కోట్లతో మంచినీటి పైప్‌లైన్ నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ చైర్మన్ దన్యాక్ దామోదర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్, అమిరిశెట్టి రాజలింగం, పన్నాల రాములు, శ్రీనివాసరావు, వలస నీలయ్య, మేకల పోచం, చింతల రాజు, మహమ్మద్ రఫీక్, మోబీన్, రవి, ఆఫీస్, విజయ్, సముద్రాల విష్ణు, దున్నపోతుల మధు, పోచన్న పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న సంధ్యారాణి

గోదావరిఖనిటౌన్: రామగుండం నియోజకవర్గంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను గౌరవించేందుకు 'అమ్మా, నాన్నకు ప్రేమతో..' అనే సత్కార కార్యక్రమాన్ని బీజేపీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మార్కండేయకాలనీలోని బృందావన్ గార్డెన్‌లో నిర్వహించారు. 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, పాఠశాలల కరస్పాండెంట్లను సన్మానించారు. బీజేపీ నాయకులు కందుల పోచం, ముస్కుల భాస్కర్‌రెడ్డి, పిడుగు కృష్ణ, తడగొండ నర్సన్న, ఊరగొండ అపర్ణ, మిట్టపల్లి సతీశ్, బోడకుంట సుభాశ్, కోడూరి రమేశ్, అందె రాజ్‌కుమార్‌చారి, బాలు, కళ్యాణ్, సంజీవ్, అంజి, సాగర్, ప్రవీణ్, పద్మ, లత పాల్గొన్నారు.

బడీడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి



మంథనిలో బడిబాట



ముత్తారం: అడవిశ్రీరాంపూర్‌లో బడిబాట

ఎలిగేడు: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈవో నరేంద్రచారి కోరారు. మండలంలోని సుల్తాన్‌పూర్‌లో బడిబాటపై గ్రామసభ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో బడిబాటపై గ్రామసభలు నిర్వహించటంతోపాటు బడిబాటపై అవగాహన కల్పించారు.

మంథని: మండలంలోని పుట్టపాక ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన బడిబాటలో మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని హెచ్ఎం జి.సూర్యనారాయణ ప్రారంభించారు.

రామగిరి: మండలంలోని కల్వచర్ల ప్రభుత్వ పాఠశాల టీచర్లు గ్రామంలో బడిబాట నిర్వహించారు.

రామగుండం: బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తామని అబాది రామగుండంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం గ్రామసభ నిర్వహించి ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు.

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని కనుకులలో గ్రామ పంచాయతీలో బడిబాట నిర్వహించారు.

జూలపల్లి: బడిబాట కార్యక్రమంలో భాగంగా జూలపల్లి గ్రామ పంచాయతీలో ఎంఈవో అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని గంగారం పంచాయతీ పరిధిలోని ఊశన్నపల్లె ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు.

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పొట్యాల, విసంపేట గ్రామాల్లో సోమవారం ఉపాధ్యాయులు బడిబాట చేపట్టారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు సీహెచ్.కీర్తన, స్నేహితను పొట్యాల గ్రామ పంచాయతీలో సన్మానించారు. గైర్హాజరు లేకుండా పాఠశాలకు హాజరైన టి.అభిలాష్, సహస్రను సన్మానించారు. విసంపేటలో పేరెంట్స్‌కు అవగాహన కల్పించారు.

సంక్షిప్త వార్తలు

• కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన మందుబాబులు

గోదావరిఖనిటౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులకు పట్టుబడ్డ 28 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవలో భాగంగా మొక్కలు నాటారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పలువురు ఖని వన్‌టౌన్ పోలీసులకు పట్టుబడ్డారు. వీరిని వన్‌టౌన్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ అభి సోమవారం 1వ అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ సారిక ఎదుట కోర్టులో హాజరు పరిచారు. కాగా 24 మందికి ఒక్కొక్కరికి రూ.2వేల జరిమానా, మరో నలుగురికి రూ.2500 జరిమానాతో పాటు సామాజిక సేవలో భాగంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటాలని ఆదేశించారు.

• రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలి

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామాభివృద్ధిలో భాగంగా గ్రామంలో రోడ్డు విస్తరణ పనులకు గ్రామస్తులు సహకరించాలని పంచాయతీరాజ్ ఏఈ, గ్రామ ప్రత్యేకాధికారి ఎం.వరలక్ష్మి కోరారు. కల్వచర్లలో రోడ్డు విస్తరణ పనులపై సోమవారం పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

• శాంతినగర్‌ను గౌతమినగర్ డివిజన్‌లో విలీనం చేయాలి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ పరిధిలోని శాంతినగర్‌ను ఇటీవల విడుదల చేసిన డివిజన్‌ల విస్తరణ జీవోలో 32వ డివిజన్‌లో విలీనం చేశారు. శాంతినగర్‌ను గౌతమినగర్ డివిజన్‌లో కొనసాగేలా చర్యలు చేపట్టాలని అయ్యప్ప టెంపుల్ కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమ భద్రయ్య సోమవారం రామగుండం మున్సిపల్ కమిషనర్, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి వినతిపత్రం అందించారు. జిమ్మిడి మల్లేశ్ ఉన్నారు.

• గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

జూలపల్లి: మండలంలోని రెండు గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులను సోమవారం తహసీల్దారు స్వర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. వడ్కాపూర్‌లో నాయబ్ తహసీల్దారు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. వడ్కాపూర్‌లో 103 దరఖాస్తులు వచ్చాయి. అలాగే అబ్బాపూర్‌లో తహసీల్దారు ఆధ్వర్యంలో 41 వినతులు వచ్చాయి. ఆర్ఐ భవానీప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

• మండలంలో గ్లోబల్ అనే పాఠశాల లేదు

జ్యోతినగర్: గ్లోబల్ అనే పేరు గల పాఠశాల రామగుండం మండలంలో లేదని ఎంఈవో గడ్డం చంద్రయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం మండలంలో గ్లోబల్ స్కూల్ అనే పేరుతో ఎవరికి ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేదన్నారు. మండలంలో ప్రైవేట్ యాజమాన్యం నడిపిన బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ ఈ విద్యా సంవత్సరం నుంచి పూర్తిగా మూసివేసినట్లు పేర్కొన్నారు.

• భూసమస్యలుంటే దరఖాస్తు చేసుకోవాలి

కమాన్‌పూర్: భూ సమస్యలున్న వారు భూభారతిలో నిర్వహించే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ వాసంతి సూచించారు. మండల కేంద్రంలో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. 17దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, ఆర్ఐ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ సతీశ్, సిబ్బంది రజిత, రాజేందర్, కట్ట కుమార్ పాల్గొన్నారు.

ఎస్‌బీఐ రూ.10లక్షల ప్రమాద బీమా చెక్కు పంపిణీ

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రానికి చెందిన చెప్యాల పవన్‌కుమార్ ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. పవన్‌కుమార్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కాల్వశ్రీరాంపూర్ బ్రాంచ్‌లో జనరల్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా తీసుకున్నాడు. స్టేట్ బ్యాంకు రీజినల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్ రూ.పదిలక్షల బీమా చెక్కును సోమవారం మృతుడి భార్య స్వరూపకు అందించారు. చీఫ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, బ్రాంచి మేనేజర్ నవీన్‌కుమార్, ఇన్సూరెన్స్ అధికారి రూప్‌సింగ్ పాల్గొన్నారు.

ప్రభుత్వం తీరుపై ముస్లిం ఐక్యవేదిక ఆగ్రహం

పెద్దపల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో ముస్లిం మైనారిటీలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడంపై ముస్లిం సంఘాల ఐక్యవేదిక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక నేతలు మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల లోపు ముస్లిం సమాజానికి కూడా మంత్రి పదవులు కేటాయించి, జరిగిన తప్పిదాన్ని సరిదిద్దుకోవాలని ఐక్యవేదిక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. లేనిపక్షంలో ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ఏకతాటిపైకి వస్తామని పేర్కొన్నారు. ముస్లిం సంఘాల ఐక్యవేదిక సభ్యులు మోయిద్, జాహిద్, రహీం, హాది, రఫీఖుల్లా ఖాన్, షాకీర్, మునీర్ పాల్గొన్నారు.

మైనార్టీ నాయకులకు మొండిచేయి

పెద్దపల్లిరూరల్: రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక సమతుల్యం ఎక్కడ అని, మంత్రివర్గంలో మైనార్టీలకు మొండి చేయి చూపడం చాలా బాధాకరం అని టీఎన్జీవోస్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎంఏ హమీద్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికైనా కాంగ్రెస్ హైకమాండ్, రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి మైనార్టీ వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి



మాట్లాడుతున్న మారుతి

మంథని: మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1973–1975లో ఇంటర్ చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఈ నెల 15న నిర్వహిస్తున్నామని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకుడు కొండెల మారుతి కోరారు. మంథని డివిజన్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథనిలోని శివ కిరణ్ గార్డెన్‌లో నిర్వహించే పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. చందుపట్ల సుధాకర్‌రెడ్డి, కొమురవెల్లి విజయ్‌కుమార్, సత్యనారాయణ, కొమురోజు శ్రీనివాస్ ఉన్నారు.



కోల్‌సిటీ: అంబులెన్స్ అంటేనే ప్రాణం కాపాడే దైవంతో సమానం. అలాంటి రెండు అంబులెన్స్‌లు గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లో నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. మరమ్మతుకు నోచుకోని ఈ అంబులెన్స్‌లు జీజీహెచ్ అధికారుల నిర్లక్ష్యంతో, ఏళ్ల తరబడి ఆస్పత్రి వెనుక చెట్లపొదల్లలో వదిలేయడంతో తుప్పపడుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి అంబులెన్స్‌లను వినియోగంలోకి తీసుకురావాలని నగర ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ఎస్సీ రోస్టర్ విధానం అమలుపై సమీక్ష



సమావేశంలో చీఫ్ లైజనింగ్ అధికారి

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2లో ఎస్సీ రోస్టర్ విధానం అమలుపై సోమవారం సమీక్ష సమావేశం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఎస్సీలకు సంబంధించిన పోస్టులు, ఖాళీలను వారితోనే వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రోస్టర్ విధానం రికార్డులను తనిఖీ చేశారు. ఎస్సీ అసోసియేషన్ నాయకులు డాక్టర్ రాజేశ్వర్, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, తిరుపతి, బొక్కల శ్రీనివాస్, జూపాక శ్రీనివాస్, మహేందర్, ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

రోస్టర్ విధానం అమలు చేయాలి

రామగిరి: సింగరేణిలో పనిచేస్తున్న ఎస్టీ ఉద్యోగులకు ఖాళీల భర్తీ, పదోన్నతుల కోసం రోస్టర్ విధానం అమలు చేయాలని సింగరేణి ఎస్టీ చీఫ్ లైజన్ అధికారి వీసం కృష్ణయ్య అన్నారు. రోస్టర్ వెరిఫికేషన్ కార్పొరేట్ కమిటీ ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలో సోమవారం పర్యటించింది. జీఎం కార్యాలయంలో పనిచేస్తున్న ఏరియాస్థాయి అంతర్గత నియామకాలు, పదోన్నతుల్లో ఎస్టీ రిజర్వేషన్ల అమలు తీరుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పర్సనల్ మేనేజర్ బి.సుదర్శనం, కమిటీ సభ్యులు భాస్కర్‌రావు, నాగేశ్వరరావు, ఎస్‌వోటూ జీఎంలు ఎం.రాంమోహన్, బి.వి.సత్యనారాయణ, ఏరియా లైజన్ అధికారి ఎల్.వినాయక్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.రాజేంద్రకుమార్, అధికారులు గుర్రం శ్రీహరి, పి.రాజేశం, ఆఫీస్ సూపరింటెండెంట్ టి.వి.సురేశ్ బాబు, శ్రావణిచంద్ర, ఏరియా ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు బి.హనుమండ్లు, ఎం.జగన్నాయక్ పాల్గొన్నారు.

పాఠశాల పరిసరాల్లో మొక్కలు పెంచాలి



పరిసరాలను పరిశీలిస్తున్న జీఎం శ్రీనివాస్

గోదావరిఖని: సింగరేణి పాఠశాల పరిసరాలలో మొక్కలు పెంచాలని ఎడ్యుకేషనల్ జీఎం గుండా శ్రీనివాస్ ఆదేశించారు. ఆర్జీ వన్ ఏరియాలోని సెక్టార్–2 సింగరేణి పాఠశాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదుల వద్ద కూడా కుండీలు ఏర్పాటు చేసి మొక్కలు పెంచాలన్నారు. జీఎం వెంట పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఫారెస్ట్ డీజీఎం కర్ణ, సీనియర్ పీవో హన్మంతరావు, సివిల్ సూపర్‌వైజర్ రాంచందర్ పాల్గొన్నారు.

సింగరేణి స్కూల్ అడ్మిషన్లలో పూర్తి పారదర్శకత



స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షిస్తున్న సెక్రటరీ శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల, సెక్టార్–3 సీబీఎస్ఈ అడ్మిషన్లు సీఅండ్ఎండీ ఎన్.బలరాం ఆదేశాలతో పూర్తి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ తెలిపారు. మే 14న అడ్మిషన్ నోటిఫికేషన్ జారీ చేసి 25వరకు అప్లికేషన్స్ తీసుకొని గురువారం నుంచి సోమవారం వరకు అన్ని తరగతులకు స్క్రీనింగ్ టెస్ట్ పూర్తి చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ అడ్మిషన్లలో 80:20 (కార్మికులు: ఇతరులు)గా నిష్పత్తి పాలసీ పాటిస్తున్నట్టు ఆయన వివరించారు.

సీబీఎస్ఈ ఖాళీలను సింగరేణి ఉద్యోగుల పిల్లలతో భర్తీ చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా, 8వ కాలనీ, సెక్టార్–3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ ప్రవేశపెడుతున్న సందర్భంగా సింగరేణి యాజమాన్యం 408 ఖాళీలలో పూర్తిగా సింగరేణి ఉద్యోగుల పిల్లలను తీసుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ–2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ కోరారు. ఇప్పటికే 392 మంది పిల్లలు సింగరేణి పాఠశాలలో చదువుతుండగా అందులో 280 మందికి పైగా ఇతరుల పిల్లలే చదువుతున్నారన్నారు. పూర్తిస్థాయిలో సింగరేణి కార్మికుల పిల్లలకు న్యాయం జరిగేలా చూడాలని సింగరేణి సీఅండ్ఎండీ బలరాంను ఆయన ఒక ప్రకటనలో కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



2004-05 బ్యాచ్ విద్యార్థులు



1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని పూసాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2004–05లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పూసాల స్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మన్, ప్రవీణ్‌కుమార్, వేణుకుమార్, విజయ, వనజ, పద్మ పాల్గొన్నారు.

పట్టణ కేంద్రంలోని శ్రీలింగేశ్వర హైస్కూల్‌లో 1999–2000లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కరీంనగర్లోని ప్రకృతి బాంకెట్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు.